BHARATH SAMACHAR DIGITAL

4, నవంబర్ 2026, బుధవారం భారత్ సమాచార్

సీతానగరంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా 176 మంది ఓటింగ్





భారత్ సమాచార్, తూర్పుగోదావరి జిల్లా: ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు నిర్వర్తించే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమ, మంగళవారాల్లో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 176 మంది సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రిటర్నింగ్ అధికారి (RO) సీహెచ్. శిరీష అధ్వర్యంలో ఈ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించారు.

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించారు. రెండు రోజుల పాటు కొనసాగిన ఈ ప్రక్రియలో మొత్తం 176 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం.

మరోవైపు ఎన్నికల నిర్వహణలో కీలక బాధ్యతలు చేపట్టనున్న సిబ్బందికి అధికారులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ పాఠశాలలో కౌంటింగ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో జోనల్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, డిస్ట్రిబ్యూషన్ సిబ్బందికి ఎన్నికల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన విధానాలు, బాధ్యతల నిర్వహణపై సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు.

ఇక నవంబర్ 4న పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీతానగరం మండల ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కేంద్రం ద్వారా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టనున్నట్లు వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌తో పాటు సిబ్బందికి శిక్షణ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించడంతో సీతానగరం మండలంలో ఎన్నికల సన్నాహాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.